

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపిఎన్‌జిఓస్ అసోసియేషన్ భవనంలో ఆల్ ఆంధ్ర ప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్‌ను ఎపిఎన్‌జిఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు వెంకటస్వామి ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమములో ఎపిఎన్‌జిఓస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి బి.వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్. ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. రామకష్ణ, సంయుక్త కార్యదర్శి విజయకుమార్, ఆల్ ఆంధ్ర ప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సందీప్ చక్రవర్తి కార్యదర్శి విద్యా సాగర్, నగర అధ్యక్ష కార్యదర్శులు రత్నయ్య, రఫీ పాల్గొన్నారు.

టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే

రాజకీయ నిర్ణయం తీసుకుంటాం..

ప్రభుత్వానికి మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం హెచ్చరిక

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే రాజకీయ నిర్ణయం తీసుకుంటామని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. బుధవారం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డబ్బులకు, బడ్జెట్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచన ప్రభలుత్వం చేయడం లేదన్నారు. యుటిఎఫ్ ప్రారంభించిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోని మిగత ప్రభుత్వ రంగాల ఉద్యోగులను కూడగట్టుకుని రాజకీయ నిర్ణయం తీసుకుని రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు మాట్లా డుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాలుగు రోజుల నిరాహార దీక్షల్లో భాగంగా మొదటి రోజు దీక్షలు ప్రారంభించామన్నారు. అధికారం కోసం హామీలు ఇచ్చిన ఇచ్చిన పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం సరికాదన్నారు. పాఠశాలలను విలీనం చేస్తున్నామన్న పేరుతో విద్యా వ్యవస్థను దెబ్బతీసిం దన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని నమ్మకంగా హామీలు చేసి కుట్ర పూరితంగా వ్యవ హరిస్తూ జిపిఎస్ తీసుకరావడం దుర్మార్గ మన్నారు. రివర్స్ పిఆర్‌సి, హెచ్‌ఆర్‌ఏ తగ్గింపు, 11వ పిఆర్‌సి అరియర్స్ ఇప్పటికి ఉపాధ్యా యలుకు అందజేయకపోగా ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులు దాచుకున్న సోమ్మును సైతం స్వాహా చేయడం దారుణ మన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్‌సి అరియర్స్, డిఏ అరియర్స్, పిఎఫ్, ఏపిజిఎల్ఐ, సరెండర్ లీవు, అరియర్స్ చెల్లించక పోతే జిల్లాలో 4రోజుల రిలే నిరాహార దీక్షల అనంతరం మరో పోరాటం చేపట్టడం తథ్యమన్నారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు దాచుకున్న సోమ్ము కోసం పోరాటం చేయడం రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు జరగలేదన్నారు. సమస్యలను పరిష్క రించడం చేతకాని ప్రభుత్వానికి ఉద్యోగులు చేస్తున్న పోరాటాన్ని అణిచివేయాలని ప్రయత్నాలు చేయడం మంచిది కాదన్నారు. దీక్షా శిబిరానికి మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీక్షలకు అధ్యక్షత వహించిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు మాట్లాడుతూ ఉద్యమం మరో రూపంలోకి మారక ముందే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ. 18096 కోట్ల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతి శర్మ మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్లుగా ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారించక ప్రభుత్వం పరీక్ష తప్పిందన్నారు. జిల్లా సహాధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, జిల్లా కోశాధికారి ఎ.మురళీధరరావు, జిల్లా కార్యదర్శులు ఎన్.మధుసూధనరావు, ఎన్ సురేంద్రబాబు, జి.దయాకర్, పూర్వ కార్యదర్శి ఎస్‌కె షాజిద్, రాష్ట్ర కౌన్సిలర్ కె.తులసీ రాంబాబు, ప్రాంతీయ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

ఏజెంట్లను నియమించుకోండి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతి నిధులకు సూచించారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను నియమించాయని, మిగిలిన పార్టీలు కూడా డా పూర్తిస్థాయిలో ఏజెంట్లను నియమిం చుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 2317 పోలింగ్ స్టేషన్లకు 2317 మంది బిఎల్ఓలు, 232 మంది సూపర్‌వజర్లను నియమించినట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవిఎంల వినియోగంపై యువతకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ముందుగా తెలిపిన సమాచారం మేరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ పాల్గొని ఈవిఎంలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తుది ఓటర్ల జాబితాకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. డిఆర్ఓ లవన్న, వైయస్‌ఆర్‌సిపీ నుండి వై మురళీధర్ రెడ్డి, టిడిపి ప్రతినిధి ఎస్కే రసూల్, బిజెపి ప్రతినిధి బి శ్రీనివాసులు, కాంగ్రెస్ ప్రతినిధి ఎ బాల సుధాకర్, సిపిఎం ప్రతినిధి దయాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక దష్టి సారించి, ప్రజలకు వైద్యసేవలను మరింత చెరువు చేయాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష-2, వైఎస్‌ఆర్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ ఈకెవైసి కార్డుల పంపిణీ, సచివాలయాల్లో రెవెన్యూ వసూళ్లు, కుల గణన, జగనన్నకు చెబుదాం జగనన్నకు చెబుదాం తదితర విషయాలపై జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో బుధవారం తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 శిబిరాల్లో ఓపి రిజిస్ట్రేషన్ సంఖ్యను పెంచాలని, క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సురక్ష 1.0 లో గుర్తించిన రిఫరల్ కేసులు, కంటి వెలుగు కు సంబంధించి క్యాటరాక్ట్ ఆపరేషన్లు పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. జిల్లా పరిషత్ సిఇఒ బి చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, హౌసింగ్ పీడీ నాగరాజు, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, నుడా విసి బాపిరెడ్డి, మత్స్య, పశు సంవర్ధక శాఖ జేడీలు నాగేశ్వరావు, మహేశ్వరుడు, ఇరిగేషన్ ఎస్ఈ కష్ణమోహన్ ఉన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

జర్నలిస్టులకు

ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రత్యేక శ్రద్ధ : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, ఈ నేపథ్యంలో ఆర్‌డిఓలు ప్రత్యేక శ్రద్ధ వహించి తగు భూములను ఎంపిక చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ మూడో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించి నిబంధన మేరకు త్వరితగతిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు మస్తాన్ రెడ్డి, మురళి, ఆర్‌డిఓలు, మాలోల, శీన నాయక్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సదారావు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని కొండి కందుకూరు (జ) మండల పరిషత్ పాఠశాలలో ఆ గ్రామ పూర్వ విద్యార్థి, ప్రస్తుత కావలి జవహర్ భారతి కాలేజ్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న డాక్టర్ రాయి మాల్యాద్రి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 50,000 బ్యాంక్ డిపాజిట్ చేశారు. వాటితో వచ్చే వడ్డీతో ప్రతిసంవత్సరం రిపబ్లిక్ డే దినోత్సవం రోజున పాఠశాల విద్యార్థులకు అవసరమైన పుస్తక సామాగ్రిని అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ స్వగ్రామానికి ఏదో ఒక సాయం చేయాలని ఉద్దేశ్యంతో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామ న్నారు. సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య దాత మాల్యాద్రికి గ్రామం తరపున అభి నందనలు తెలిపారు. మండల విద్యాశాఖాధికారులు ప్రసాద్, సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ రావు, కరేటి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ప్రభావతి, గ్రామపెద్దలు, విశ్రాంత వార్డెన్ బివి, సీనియర్ ఉపాధ్యాయులు మోహనరావు, బి కోటేశ్వరరావు, గుమ్మా శ్రీను, గేరా చిరంజీవి .ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం దాత అయిన రాయి మాల్యాద్రి, ఇరువురు మండల విద్యాధికారులను, సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

ఆకట్టుకున్న స్టాల్స్

ప్రజాశక్తి -గుడూరు : స్వయం సహాయక మహిళా సంఘాలకి ఆసరా చెక్కులు పంపిణీ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభ వద్ద మండల అంగన్‌వాడీ కార్యకర్తలు, వివిధ పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరిని ఆకట్టుకుంది. కరివేపాకు మునగాకు వివిధ రకాల ఆకుకూరలతో తయారు చేసిన పదార్థాలు రాగి పిండితో తయారుచేసిన పకోడీలు, బూరెలు, కాయగూరలతో తయారు చేసిన ఫలహారాలు ఆకటుకున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు, తయారుచేసిన పలు పదార్థాలు ఎంఎల్‌ఎ మానుగుంట మహేందర్ రెడ్డి రుచి చూసి పదార్థాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.

'ఆసరా' చెక్కులు పంపిణీ



ఉలవపాడులో..

ప్రజాశక్తి - ఉలవపాడు

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పథకాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పప్పు బెల్లాలుగా పంచుతున్నారనేపదం ఆర్థిక ధనవంతులు మాట్లాడుతుంటే తన మనస్సు బాధ కలిగిందని ఎంఎల్‌ఎ మానుగుంట మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉలవపాడు లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వైఎస్‌ఆర్ ఆసరా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి పేద కుటుంబానికి చేయూతనిస్తున్నారన్నారు. వైఎస్‌ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపిపి మస్తానమ్మ, జెడ్‌పిటిసి అరుణ, వైస్ ఎంపిపి రమణయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదరభాష, ఉలవపాడు సర్పంచి మానికల నాగలక్ష్మి, చాగొల్లు గ్రామ సర్పంచి లేళ్ళపల్లి లతా చంద్రశేఖర్, ఏపిఎం నరేష్ మండల విద్యాశాఖ అధికారి ఎం ఈ ప్రసాద్ రావు ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు :
మహిళలు ఆర్థిక ప్రగతి సాధించి అన్ని రంగాల్లో అభివద్ధి కావాలని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు ఉన్నత పాఠశాల క్రీడా స్థలంలో ఏర్పాటుచేసిన సభలో ఎంఎల్‌ఎ ప్రసంగించారు జిల్లా డిఆర్‌డిఎ పీడీ సాంబశివరావు సభకు అధ్యక్షత వహించారు. గుడ్లూరు మండలంలో ఉన్న 1015 పొదుపు సంఘాల మహిళలకు ఆసరా పథకం కింద ఐదు కోట్ల 15 లక్షల రూపాయలు విలువైన చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. జిల్లా డిఆర్‌డిఎ పీడీ పిడి సాంబశివరావు , ఎంపిడిఒ రాజశేఖర్, తహశీల్దార్ సూర్య నారాయణ సింగ్, మండల సమైక్య అధ్యక్షురాలు మరియమ్మ, జెడ్‌పిటిసి బాపురెడ్డి, సర్పంచ్ శంకర్ పాల్గొన్నారు.



గుడ్లూరులో..

శైలేంద్రరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

వేమారెడ్డి శైలేంద్ర రెడ్డి

కుటుంబ సభ్యులకు 'ఆదాల' పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ :ఇటీవల కీర్తిశేషులైన వేమిరెడ్డి శైలేంద్రరెడ్డి కుటుంబ సభ్యులను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ మేరకు బుధవారం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి కీర్తిశేషులు వేమిరెడ్డి శైలేందర్ రెడ్డి నివాసంకు చేరుకుని ఆయన సోదరులైన వేమిరెడ్డి వినీత్ రెడ్డి, జనార్ద న్‌రెడ్డిలను పరా మర్శించారు. వేమిరెడ్డి శైలేందర్ రెడ్డి మరణించడానికి గల కారణాలను ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేమిరెడ్డి శైలేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎఎంసి చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, జెడ్‌పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, వైసిపి నాయకులు పాశం శ్రీనివాస్, పాశం తిరుపతి తదితరులున్నారు.

మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కంటైనర్ టెర్మినల్ తరలింపుపై

ప్రభుత్వ వైఖరి దుర్మార్గం : సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : క్రిష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టెర్నిల్ తరలింపు విషయంలో ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద కంటైనర్ టెర్మినల్ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సోమిరెడ్డి పాల్గొని సంఘీభావంగా మాట్లాడారు. కంటైనర్ తరలింపుపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి మోసపూరితమన్నారు. ఈ విషయంపై విపక్షాలతో కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని సోమిరెడ్డి తెలిపారు. కంటైనర్ టెర్మినల్ తరలింపుతో రాష్ట్రానికి పన్నుల రూపేణా వచ్చే ఆదాయం పోతుందని, దీనిపై సిఎం జగన్ పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు.

చైన్ అపహరణ

పొదలకూరు : రోజులాగే బుధవారం అంగడికి వచ్చాడు.. రెండు సిగరెట్లు కొన్నాడు. మూడు సవర్ల చైన్‌ను అపహరించించుకోని వెళ్లాడు. ఈ ఘటన పొదలకూరు పట్టణంలోని తొగటవీధిలో బుధవారం జరిగింది. బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొగటవీధికి చెందిన గుండా ఆదెమ్మ అనే వృద్ధురాలు చిన్న దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తోంది. రోజు ఓ వ్యక్తి దుకాణం వద్దకు వచ్చి సిగరేట్ తాగి వెళ్లేవాడని.. అదే మాదిరిగా బుధవారం కూడా వచ్చి రెండు సిగరేట్లు అడిగి మెడలోని సరుడును లాక్కెళ్లినట్లు బాధితురాలు వాపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతీగ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చేజర్ల మండలం భిల్లుపాడులో విజయీభవ యాత్రను ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. గ్రామంలో విస్తతంగా పర్యటించిన ఆయన ప్రజలందరితో మాట్లాడారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సైడు కాలువలను ఆయన ప్రారంభించారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను రూపొందించుకుని పనిచేస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామంలో ఇప్పటి వరకు రూ.16లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఇంటిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంక్షేమ పథకాల ద్వారా, ఇతర అభివృద్ధి నిధుల ద్వారా రూ.3.50 కోట్ల వరకు సంక్షేమాన్ని అందజేశారని వివరించారు. గ్రామంలో 8మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసినట్లు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన నూతన సంస్కరణలతో, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాము ఏర్పాటు చేసిన రెవెన్యూ సమన్వయ కమిటీ సభ్యుల సహకారంతో భిల్లుపాడు గ్రామంలో 97మంది రైతులకు చెందిన సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. అందులో సర్వీస్ ఇనాం కింద 30 ఎకారాలు, సాదాబైనామా కింద 5 ఎకరాలు, అసైన్డ్‌మెంట్ హక్కు మంది కింద 5 మందికి 8 ఎకరాలు, 27మంది రైతులకు నోషనల్ ఖాతాలు పరిష్కారం కావడంతో 45 ఎకరాల్లో రైతులకు సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. గ్రామంలో ఎఫ్‌డిఆర్ నిధుల ద్వారా రూ.30లక్షలు అందజేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన విధంగా మిగిలిన సిసి రోడ్లు, ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామని తెలుపుతున్నామన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమస్య నమోదు పుస్తకంతో ఇప్పటి వరకు గ్రామస్తులు 23 సమస్యలను తమ దృష్టికి తీసు కొచ్చారని, వాటిలో 18 సమస్యలు పరిష్కరించామన్నారు. వలంటీర్ల సహకారంతో ప్రజలు ఎవరైనా సమస్యలు తెలిపితే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పరిష్కరిస్తున్నామని, ప్రజలు ఈ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎంపిపి తూమాటి విజయ భాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారధి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ గోతం వెంకటసుబ్బయ్య, యనమదాల సర్పంచి నోటి సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

'ఠాగూర్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:అపుస్మా నిర్వహించిన ఎంఎంటిఎస్‌సి స్టేజ్-2 నియోజకవర్గస్థాయి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టులో ఎఎస్‌పేటలోని ఠాగూర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనుబరిచారు. ఈ మేరకు ఎఎస్‌పేటలోని ఠాగూర్ పాఠశాల విద్యార్థులు కె.మోహన్ నరేంద్ర ప్రథమ స్థానం, వి.యషిత 5వ స్థానంలో ఆత్మకూరు నియోజకవర్గం స్థాయిలో సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల కరస్పా ండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి, డైరెక్టర్ కె.దొరస్వామిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి సిఎం జగన్


ఆసరా చెక్కును అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి

మహిళా పక్షపాతి సిఎం జగనన్న అని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జల వనరుల శాఖ కార్యాలయ ఆవరణంలో నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో అక్కాచెల్లెళ్లకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే పొదుపు మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా మూడు విడతల్లో మహిళల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. నాలుగో విడతలో చెక్కులు పంపిణీ చేయడం ద్వారా పూర్తిగా రుణమాఫీ అయిందన్నారు. రాష్ట్రంలో 8లక్షల మంది మహిళలకు 25వేల 750 కోట్ల రూపాయలు నాలుగు విడతల్లో చెల్లిస్తానని చెప్పి మూడు విడతల్లో రూ.19,700 కోట్లు వారి ఖాతాలో జమ చేశారని తెలిపారు. మహిళలను ఆర్థిక అభివృద్ధి కల్పిస్తే కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు వైద్యశాలలను అనేక కార్యక్రమాలను సుందరీకరించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రైతుల రైతు భరోసా విదేశీ విద్యకు చేయూత రూ.25 లక్షలతో ఆరోగ్యశ్రీ ఉత్తమైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి పార్టీలకు కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. తన అన్న మేకపాటి రాజమోహన్ రెడ్డి నియోజకవర్గంలో విద్య కోసం ఎనలేని కృషి చేశారని ఉదయగిరిలో ఇంజనీరింగ్ కాలేజ్ కృష్ణాపురంలో నవోదయ పాఠశాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ కాలేజీలో హైస్కూల్లో ఏర్పాటు చేశామన్నారు. తన జీవితం ప్రజల సేవ కోసమే అంకితం చేస్తామన్నారు. మొదటగా మహిళలు మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి సిఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మేకపాటి రాజగోపాల్ రెడ్డికి మెమొంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మట్ల శాంతి, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పదువుల కేటాయింపులోనూ మహిళలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనే కాకుండా, పదవుల కేటాయింపులలో మహిళలకు అధిక ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పిస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సీతారామపురంలో బుధవారం వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఆయన మాట్లాడారు. అవినీతి అక్రమాలు, వివక్షతలకు తావు లేకుండా సంక్షేమ పథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాల్లో నగదు జమ చేస్తూ మహిళ సాధికారత వైపు వైసిపి ప్రభుత్వం పయనిస్తుందన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరిస్తున్న ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం అని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం ప్రజల అభివృద్ధికి గత 40 సంవత్సరాలుగా మేకపాటి కుటుంబం అహర్నిశలు శ్రమిస్తుందని ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు వెలుగొండ ప్రాజెక్టును తీసుకొచ్చామని పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు, ఇంజనీరింగ్ కాలేజీ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో శ్రమించామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. సచివాలయాలు, ఆర్‌బికెలు, రైతు భరోసా, హెల్త్ క్లినిక్‌లు వంటివి నిర్మించామని గ్రామాలలో మట్టి రోడ్డు అనేది లేకుండా సిసి రోడ్లు, డ్రయినేజీలను ఏర్పాటు చేసి ఎంతగానో అభివృద్ధి చేశామన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు శస్యశ్యామలంగా అభివృద్ధి బాటలో నడవాలంటే రాబోయే ఎన్నికలలో వైసిపికి అధిక మెజారిటీని తీసుకురావాలన్నారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, ఎలీషా కుమార్, ఎంపిటిసి చప్పిడి వెంకటమ్మ, సర్పంచులు మునగల రామచంద్ర రెడ్డి, దుర్గయ్య యాదవ్ జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రటరీ పి.ఎం.కృష్ణంరాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రొక్లెయిన్‌తో మురుగు తొలగిస్తున్న దృశ్యం

మురుగునీరు తొలగింపు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పెగళ్లపాడు ఎస్‌సి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం ఎదుట కాలనీలోని ఇళ్లలో మురుగునీరు వచ్చి నిల్వ ఉండడంతో చిన్నారులు పాఠశాల లోపలికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గ్రామ పెద్దలు పట్టించుకోక పోవడంతో అంగన్‌వాడీ కేంద్రాన్ని చుట్టుముట్టిన మురుగు నీరు నిల్వ ఉన్న ఫొటోను పత్రికా విలేకర్లు వాట్సాప్ గ్రూపులో షేర్ చేయగా ఆత్మకూరు ఆర్‌డిఒ చూసి వెంటనే స్పందించారు. ఆర్‌డిఒ ఎంపిడిఒకు సమాచారం ఇవ్వగా పంచాయతీ కార్యదర్శి భరత్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్ బుధవారం గ్రావెల్ తొలించి మురుగు నీరు రాకుండా చదును చేశారు. కాలనీ వాసులు ఇళ్లలో మురుగు నీటిని వదలినా చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ఆర్‌డిఒకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు మాజీ ఎంపిటిసి సోడా పకీర్‌రెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. వైఎస్ఆర్ బీమాలో భాగంగా ఆయన భార్య సోడా పద్మకు అంత్యక్రియల కింద వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున రావు రూ.10వేల నగదును అందజేశారు. మిగిలిన రూ.90వేలను త్వరగా అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా మండలం లోని పలువురు వైసిపి టిడిపి నాయకులు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని ఆముదాలదిన్నె నుంచి ఏనుగుల బావి వరకు ఎఎంసి నిధుల ద్వారా రూ.23 కోట్లతో చేపడుతున్న రోడ్డు పనులను బుధవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రచార ఆర్భాటాలతో శంకుస్థాపనలు చేసి పనులు విస్మరించారని, తమ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఆవిష్కరిస్తున్నామన్నారు. ఆముదాలదిన్నె నుంచి ఏనుగుల బావి వరకు ఎఎంసి నిధుల ద్వారా రోడ్డుకు టెండర్లు రావడం జరిగిందని, దానికి సంబంధించిన కాంట్రాక్టర్ టెండర్లు వేయడం జరిగిందని, ఇప్పుడు శరవేగంగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల సంక్షేమం అభివృద్ధికి రోడ్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, చెన్ను ప్రసాద్ రెడ్డి, ఆముదాల దిన్నె సర్పంచ్ బ్రహ్మానందం, మాజీ జెడ్‌పిటిసి కందుల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పొట్టియ్య, కళ్యాణ్, దాసు, జె.సి.ఎస్. కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

గిరిజనులకు దోమతెరలు వితరణ

దోమతెరలు పంపిణీ చేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ కాలేరుగుంట గిరిజనులకు బుధవారం దోమతెరలు, బిరియాని ప్యాకెట్స్ హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు మంచి సుపరిచితుడు వెంగళరావు నివాసి అయిన షేక్.మస్తాన్ (బుజ్జయ్య) షేక్. గౌసియాల 42వ పెళ్లి రోజు సందర్భంగా వారి కుమార్తె షేక్.దిల్షాద్, కుమారులు షేక్.నౌషాద్, షేక్.నిషాద్‌ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ నిరుపేద గిరిజనులకు హ్యాపీ సేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయని ఘనీబాషాను వారి సభ్యులను కొనియాడారు. హ్యాపీ సేవా సంస్థ సలహాదారులు చేవూరు. ప్రభయ్య, షేక్. చాన్ బాషా, గౌస్ బాషా పాల్గొన్నారు.

పెంచలయ్యకు ఘన నివాళులు

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు తుపిరి పెంచలయ్య ఇటీవల హార్ట్‌ఎటాక్‌తో మరణించారు. బుధవారం వారి ఉత్తర క్రియలకు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు పంచాయతీకి సర్పంచిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని, వైసిపి పార్టీ విజయానికి ఆయన వంతు కృషి చేశారని, ఆయన మరణం పార్టీకి వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయనతో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, రూరల్ సిఐ నాగభూషణం, సీనియర్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పసుపులేటి సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ పాల్గొని తుపిరి పెంచలయ్య ఉత్తర క్రియల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పసుపులేటి వెంకటేశ్వర్లు, కృష్ణ, ప్రత్యూష, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రయివేట్ పాఠశాలల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు మాట్లాడుతూ సెల్‌ఫోన్ డ్రైవింగ్ హెల్మెట్ లేకుండా ప్రయాణాలు చేయడం ద్వారా కూడా విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ సురేష్ బాబు, శ్రీమన్నారాయణ పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, గాయత్రి స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కోసమే 'జెబిఎన్‌పి' స్థాపన

మాట్లాడుతున్న ముప్పాళ్ల శ్రీరామరాజు

ప్రజాశక్తి-ఉదయగిరి : జై భారత్ నేషనల్ పార్టీకి ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి ముప్పాళ్ల శ్రీరామరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు అవినీతి రహిత పారదర్శక పాలన అందించేందుకు మాజీ జెడి లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించారని తెలిపారు. ప్రజలు ఒకసారి నోటు తీసుకోకుండా ఓటు వేసి, మెరుగైన భారతావని నెలకొల్పే నాయకుని కోసం, తమ పార్టీ ఆవిర్భవించిందన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో విస్తృతంగా పర్యటించి, మండల స్థాయిలో జై భారత్ నేషనల్ పార్టీని బలపరిచి క్షేత్ర స్థాయిలో చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ ఆశయాలను, ఆలోచనలను, ప్రజల్లోకి తీసుకెళ్లి పోతామని తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో పలు దుకాణాల వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీతారామపురం మండల జై భారత్ నేషనల్ పార్టీ గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ల రామారావు, కొండమూరి శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-బిట్రగుంట : పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ కావలిలోని కృష్ణం రాజేష్, శ్రీ కళ్యాణ మండపంలో హరిద్ర వివాహ మహోత్సవానికి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం లో పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్య నిర్వాహకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, ప్రత్యూష, కృష్ణ, పసుపులేటి సుధాకర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ప్రజాశక్తి-కావలి : కావలి విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం వివి రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు విశ్వభారతి లెక్చరర్ ఎం.వి.ఎన్. ప్రసాద రావు ఆధ్వర్యంలో ఆయన సతీమణి దివంగత విశ్వభారతి ప్రధానోపాధ్యాయులు, వివి రత్నమ్మ పేరుపై ఏర్పాటు చేసిన మెమోరియల్ 'మ్యాథమెటిక్స్ బెస్ట్ క్యాష్ టాలెంట్ ఎగ్జామినేషన్'లో విజేతలైన వారికి బహుమతి ప్రదానం చేశారు. విశ్వభారతి ప్రిన్సిపాల్ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రసాద్ రావు సతీమణి వి.వి.రత్నమ్మ గతంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయినిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి మంచి పేరు, ప్రఖ్యాతలు పొందారని, వారి పేరుపై ఇటువంటి మంచి కార్యక్రమాన్ని, ప్రసాద్ రావు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యఅతిథిగా విశ్వభారతి రమణయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు, షేక్ ఖాదర్ బి, జి.కళ్యాణి, వై.రఘునందన రావు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

బైక్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : ఐషర్ ఆటో ఉత్పత్తి ఇండియా నెల్లూరులో 'మోటో వాల్ట్' సూపర్ బైక్ షోరూమును నెల్లూరులోని మెడికోవర్ హాస్పిటల్ ఎదురుగా అయోధ్య నగర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఎన్‌హెచ్-16, పినాకిని అవెన్యూ నెల్లూరులో ప్రారంభించింది. మోటో వాల్ట్ భారతదేశంలో ప్రీమియం బైక్ బ్రాండ్ సూపర్ బైక్ ప్రాంభంలో మోటో మోరినీ, బెనెల్లీ, కీవే, జోన్టెస్ మరియు మోటోవాల్ట్ ఉత్పత్తులను ఒకే చోట అందిస్తోంది. మోటో వాల్ట్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ జబఖ్, ఐషర్ ఆటో ఉత్పత్తి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, హరీష్ రావు, మోటో వాల్ట్ నెల్లూరు డీలర్ ప్రిన్సిపల్ కొత్త డీలర్‌షిప్ ప్రారంభోత్సవం గురించి వ్యాఖ్యానించారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

నియామక పత్రాలు అందజేసిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తూ చిన్నారులకు అవసరమైన నూతన విషయాలను నేర్పిస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండలాల నుండి నూతనంగా ఉద్యోగాలు పొందిన ఒక అంగన్‌వాడీ కార్యకర్త, 9మంది సహాయకులకు నియామక పత్రాలను ఎంఎల్ఎ మేకపాటివిక్రమ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణుల వంటి వారి బాధ్యతను మీకు అప్పగిస్తున్నారని, క్రమం తప్పకుండా వారికి సూచనలు, సలహాలు అందించడంతో పాటు పౌష్టికాహారం అందజేయాలన్నారు. తమ తరపున ఏదైనా సహాయం అవసరమైతే అడగాలని, చిన్నారుల, గర్భిణుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

స్టడీ అవర్స్ ప్రోత్సాహంపై అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : 10వ తరగతి విద్యార్థుల కోసం ఎల్ఆర్‌పి 2023-24 సంవత్సరాలకు 60 రోజులు స్టడీ అవర్స్ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం స్టడీ అవర్స్‌లో పెద్ద మనసుతో అల్పాహారం సమకూరుస్తూ చల్లని దీవెనలు అందిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులు కల్లూరి రవిరెడ్డి, దేవసాని జనార్దన్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు గాజులపల్లి సుబ్బారెడ్డి మీనిగ ఫణిరాజ్‌కు విద్యార్థిని విద్యార్థుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారితోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం జెడ్‌పి ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కావలి రూరల్ : వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు ఇంకా వరినాట్లు వేయడంపై వ్యవసాయ శాఖ ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మండల పరిధిలోని సిరిపురంలో చెరువు కింద ఇంకా రైతులు వరి నాట్లు వేస్తుండడంతో బుధవారం రైతుల వద్దకు మండల వ్యవసాయాధికారిణి లలిత, నీటిపారుదల శాఖ ఎఇ కిరణ్ కుమార్‌లు నేరుగా వెళ్లి నాట్లు వేస్తున్న రైతులకు అవగాహన కల్పించారు. చెరువులో నీరు తక్కువగా ఉన్నదని ఏవిధంగా నాట్లు వేస్తున్నారని వారిని ప్రశ్నించారు. సోమశిల కావలి కాలువకు 3 టిఎంసిల నీటిని కేటాయించారని తెలిసి నాట్లు వేస్తున్నట్లు రైతులు తెలిపారు. అనవసరంగా పెట్టుబడులు పెట్టి నష్టపోతారని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్వాలారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు బలరాం, రైతులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు మల్టీ విద్యను అభ్యసించాలి

మాట్లాడుతున్న కెఎల్ యూనివర్శిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉజ్వల భవిష్యత్తుకు మల్టీ విద్యను అభ్యసించాలని కెఎల్ యూనివర్శిటీ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కెఎల్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యను అభ్యసించాలని, అలాంటి విద్యను అభ్యసించిన వారికి ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగవకాశాలు ఉంటాయని, పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా మల్టీ విద్యను అందిస్తున్న ఏకైక విద్యా సంస్థ కెఎల్ఎం యూనివర్శిటీ అని తెలియజేశారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షకు ప్రతిభ చాటిన విద్యార్థులకు రూ.100కోట్ల మేర మెరిట్ స్కాలర్‌షిప్‌లను తమ సంస్థ అందిస్తుందన్నారు. కెఎల్ఎం విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పిస్తూ ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని, అత్యుత్తమమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ 100శాతం క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ను అందిస్తున్నామని తెలిపారు. తమ విద్యాలయ సంస్థల్లో విద్యను అభ్యసించిన 4600 మందికిపైగా విద్యార్థులు ఫ్రీ క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఆఫర్ పొంది రూ.40 లక్షల నుండి రూ.60 లక్షల వరకు అత్యధిక వేతనాలు పొందుతున్నారని తెలిపారు. వారు తమ విద్యార్థులు అని చెప్పడంలో గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఏడుగురు ఫైనల్ ఇయర్ విద్యార్థులు అమెరికాకు చెందిన అంతర్జాతీయ కంపెనీలలో రూ.50లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సాధారణ డిగ్రీ చదువులు నేటి పోటీ ప్రపంచంలో నిలబడలేక పోవడంతో యువకులు రూ.5వేలకు.. రూ.6వేలకు.. ప్రయివేటు సంస్థల్లో వెట్టిచాకిరీ చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ చదివే సమయంలో సరైన అవగాహనతో భవిష్యత్తులో పనికొచ్చే కోర్సులను చేరి వారి ఉజ్వల భవిష్యత్తుకు వారే సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా కె.ఎల్.ఎం. యూనివర్శిటీ సరికొత్త విద్యా విధానాలతో మల్టీ విద్యను విద్యార్థులకు అందిస్తూ, ఎక్కడికి వెళ్లినా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటుందన్నారు. ఇటువంటి విధానాలతో పలువురికి ఆదర్శవంతంగా నిలుస్తున్న ఏకైక విద్యాసంస్థ కెఎల్ఎం యూనివర్శిటీ అని తెలియజేశారు. ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే మల్టీ విద్యను అభ్యసిస్తూ స్కిల్ డెవలప్‌మెంట్ విభాగంలో పరిపూర్ణత సాధించాలంటే కెఎల్ఎం యూనివర్సిటీ మార్గదర్శి అని తెలియజేశారు. కార్యక్రమంలో కెఎల్ఎం యూనివర్శిటీ ఇంటర్నేషనల్ అడ్మిషన్ ఇన్‌ఛార్జి డాక్టర్ షణ్ముఖ కుమార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక కెఎల్ఎం యూనివర్శిటీ జోనల్ హెడ్ బి శివరామకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్ఎస్ఆర్ మూర్తి, ఆత్మకూరు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఎన్ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుబ్బారెడ్డి, డాక్టర్ బిఎస్ఆర్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు నాయుడు, ఎస్ఎస్‌వి జూనియర్ కళాశాల చైర్మన్ కె.అశోక్ కుమార్, ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ డి ప్రసాద్, నెల్లూరు జిల్లా మేనేజర్లు రాంబాబు, ఆర్‌కె శేఖర్ బాబు, టి.రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని గోవిందం పల్లి, చిలకమర్రి, పాతాళపల్లి, పడమటి కంభంపాడు గ్రామాలలోని ఎరువుల దుకాణాల్లో బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులకు ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువ ధరకు ఎరువుల అమ్మరాదని, రేట్ల పట్టిక ప్రజలందరికీ కనిపించేలా ప్రతిరోజూ ఎంత స్టాక్ ఉందో తెలియజేయాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికీ జిఎస్‌టి బిల్లివ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మిడ్డేమీల్స్ కార్మికురాలు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఇర్లపాడు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు సుభాషిణి కొన్ని నెలలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలు పాఠశాల విద్యార్థులకు వంట చేస్తూ పొగపీల్చడం వల్ల ఊపిరి తిత్తుల కేన్సర్ వచ్చిందని డాక్టర్లు తెలిపారు. మృతదేహాన్ని ఇర్లపాడు తీసుకొచ్చి దహన సంస్కారాలు నిర్వహించారు. ఆమెకు భర్త, కుమారుడు ఉన్నారు.

చికిత్స పొందుతూ మృతి చెందిన కార్మికురాలు సుభాషిణి

సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. ప్రభుత్వం మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

విద్యుత్ స్తంభాలు మార్చండి సారూ..

ప్రజాశక్తి-కావలి

సమస్యను వివరిస్తున్న స్థానికులు

పట్టణంలోని 33వ వార్డులో బుధవారం పసుపులేటి సుగుణమ్మ. స్థానికులతో కలిసి పర్యటించారు. పసుపులేటి సుగుణమ్మను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా 33వ వార్డులోని వాయునందన ప్రెస్‌రోడ్డులో స్థానిక సమస్యలను పసుపులేటి సుగుణమ్మ దృష్టికి తీసుకువచ్చారు స్థానిక ప్రజలు. ముఖ్యంగా ఇక్కడ ఏర్పాటుచేసిన విద్యుత్ ఐరన్ స్తంభాలు దెబ్బతిని ఇబ్బందిగా ఉన్నాయని, వీటిని మార్చి సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడంలేదని సుగుణమ్మ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరారు. ఐరన్ స్తంభాల వల్ల ఇబ్బందిగా మారిందని, ఎప్పుడు ఈ స్తంభాలు పడిపోతాయోయని భయాందోళన వ్యక్తం చేశారు. దానిపై స్పందించిన సుగుణమ్మ వెంటనే అధికారులతో మాట్లాడతామని హామీనిచ్చారు.

క్రీడా పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లాస్థాయి ట్రెజరీ ఉద్యోగుల క్రీడా పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో జిల్లాస్థాయి ట్రెజరీ క్రీడా పోటీలు జరుగునని విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురైన ఉద్యోగులకు క్రీడలు వ్యాయామం ఎంతగానో సహరిస్తుందన్నారు. ఈ సందర్భంగా ట్రెజరీ కార్యాలయంలో కరపత్రాలను పంచిపెట్టారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గోడ సుబ్రహ్మణ్యం, ఉపఖజనాధికారిణి చిట్టేటి మమత, వింజమూర్ ఉపఖజనాధికారి దయాకర్, ఎపి ఎన్‌జిఒ తాలూకా అధ్యక్షులు సీనియర్ అకౌంటెంట్స్ బొమ్మతట్టు శ్రీహరి, సీనియర్ అకౌంటెంట్ కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు నరేంద్ర, చంద్ర, మాలకొండ రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అదుపు తప్పి వ్యాను బోల్తా..

ప్రజాశక్తి మర్రిపాడు : మండలం పొంగూరు కండ్రిక సమీపంలో నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై బుధవారం మినీ ట్రక్కు అదుపు తప్పి బోల్తా పడింది. బద్వేల్ నుండి టమోటా లోడుతో నెల్లూరు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వాహనంలో ఉన్న టమోటాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. వాహనంలో ఉన్న డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. జాతీయ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో వాహనదారులు హడలిపోతున్నారు.

8న 'చలో కడప'


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆంధ్రప్రదేశ్ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మాదిగ, మాదిగ ఉపకులాల రాజకీయ సమన్యాయ మహాసభ ఫిబ్రవరి 8న 'చలో కడప' బహిరంగ సభను మండల మాదిగలు ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు యోసుపోగు బాబు మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవనంలో నియోజకవర్గ ఎపి ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు నలుపు ప్రసాద్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు నియోజకవర్గ పర్యటనలో పాల్గొని మాదిగలకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ మాదిగ ఉపకులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎపి ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మాదిగ ఉపకులాల రాజకీయ సమన్యాయ మహాసభ వైసిపి కడప జిల్లాలో ఫిబ్రవరి 8న జరుగునని ఈ సందర్భంగా ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎస్‌సి రిజర్వేషన్ ప్రకారం 29 అసెంబ్లీ, 4 ఎంపి స్థానాలుంటే ఇప్పటివరకు అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు అన్యాయం చేస్తూ మాలో సోదర భావమైన మాలలకు అధిక భాగంలో సీట్లు కేటాయించడంలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలో సామాజిక న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎవరైతే మాదిగలకు సముచిత స్థానంతో పాటు సీట్లు కల్పించి న్యాయం చేస్తారో వారికి తమ మాదిగల మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు తాతపూడి.రాజశేఖర్, లక్కినేని రోజాప్రకాష్, జిల్లా యువసేన అధ్యక్షులు మామూడూరు.మల్లికార్జున, మండల అధ్యక్షులు నాగేళ్ల మనీష్, నల్లిపోగు సోమయ్య, గడ్డం.వెంకటయ్య, కొమ్మూరి కిషోర్, జి.కన్నయ్య, ఇ.బాబు తదితరులున్నారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A.No.388/2021 in O.S. No:34/2018
బిట్వీన్ :
1. శ్రీరామ్ శంకరరావు
2. శ్రీరామ్ నాగరాజు .... వాదులు
వర్సెస్
1. పూల హనుమంతరావు @ షేక్ కాలేషా
2. పూల శ్రీనివాసరావు ... ప్రతివాదులు
(ఆర్1-1వ ప్రతివాది)
శ్రీ పూల హనుమంతరావు @ షేక్ కాలేషా, తండ్రి : కోటేశ్వరరావు, కేరాఫ్ బాషా హోటల్, కూల్‌డ్రింక్ షాప్, సుల్తాన్ మొహిద్దీన్ నగర్, కందుకూరు టౌన్, మండలం, ప్రకాశంజిల్లా.
ఈ దావాలోని పై తెలిపిన I.A.No.388/2021 in O.S. No:34/2018 ఈ పిటీషన్‌లలో యిందలి పిటీషనర్స్ (ఆర్1-1వ ప్రతివాది) అయిన నీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా వాయిదా ది.29-2-2024 అని తెలియజేయటమైనది. కావున ది.29-2-2024న నీవు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ, శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, చిలకలూరిపేట వారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరై నీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.
వాయిదా : 29-2-2024
స్థలం : చిలకలూరిపేట,
తేది : 31-1-2024
ఇట్లు
తెలికేపల్లి హేమంతరామకుమార్,
అడ్వకేట్, చిలకలూరిపేట,
సెల్ : 9866154524.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జీవారి కోర్టులో
O.S.No. 220 /2020
1. Puvvada Venkata Sudhakar (Died)
మరికొందరు ....వాదులు
Vs
Sesham Niranjan ....ప్రతివాది
దావానోటీసు
To
Sesham Niranjan,
S/o Venkata Krishnaiah,
Shree Nivas 2nd Floor, 7th Lane,
ISKON city, Nellore, SPSR Nellore Dist.,
పై నెంబరు దావాలో వాదులు ప్రొనోటు బాకీ రాబట్టు కొనుటకు పై కోర్టులో దావా వేసినందున నోటీసు నిమిత్తం తేది 20-02-2024పై కోర్టులో మీరుగానీ, మీ తరపున వకీలుగానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు,
S.CHANDRA MOHAN REDDY
Advocate for the Plaintiff, Guduru

మహారాజశ్రీ కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No.16/2023
Between :
Moghal Asif Biag and others
...Plaintiffs
Vs
Moghal Raheem Biag and others
...Deffendents
To,
D5) Brahmareddy
D6) Muvva Lakshmi,
D.No.2-5-18, Kummari vari street,
Vishnalayam center, Kavali town,
SPSR Nellore District.
అనువారికి
ఈ నెంబరున వాది మీపై దావా దాఖలు చేసి యున్నందుకు మీకు నోటీసు నిమిత్తం తేది: 15-2-2024కి వాయిదా వేయబడి యున్నది. ఆదినము పగలు 10.30గంటలకు పై కోర్టు ఎదుట మీరు హాజరై, ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు యక్స్‌పార్టీగా తీర్మానించబడును.
ఇట్లు,
యన్.యస్. కిరణ్ కుమార్,
వాది తరుపు న్యాయవాది,
కావలి, SPSR నెల్లూరు జిల్లా.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNI
MCOP NO 371 OF 2023
SATHYAKALA .....**Petitioner**
Vs
1.M/s.YBM TRAVELS PRIVATE LIMITED
.....**1st Respondent**
2.THE ORIENTAL INSURANCE, COMPANY LTD, ...**2nd Respondent**
TO
M/s. YBM TRAVELS PRIVATE LIMITED
Shop No.9A, Keerthi Shopping Complex,
National Hing Ways 5 Road, Keerthi Enclave,
Kolapoluru Village and Post, Sullurpeta Mandal,
Sri Potti SriRamulu, Nellore- 524 121.
.....**1st Respondent**
Take notice that the above case is posted to 28.02.2024 at 10.30am before the Hon'ble Vth Judge of Motor Accident Claims Tribunal, Chennai for your appearance either in person or through pleader without fail or otherwise the matter will be decided in your absence.
M/s.N.ARUMUGARAJAN
T.SENTHIL NATHAN
G.SATHIARAJ
ADVOCATE,CHENNAI
Counsel for the Petitioner

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్‌జడ్జీ గారి కోర్టులో..
E.P.NO.50/2022
OS NO.307/2014
దామా వెంకటేశ్వర్లు - డి.హెచ్.ఆర్.
v/s
సాదినేని శ్రీనివాసులు - జె.డి.ఆర్.
TO
సాదినేని శ్రీనివాసులు
S/O అయ్యావారపు నాయుడు
R/O డోర్ నెంబర్ - 10-2-69,
10వ వార్డు, కోటారెడ్డి నగర్
కందుకూరు పట్టణం మరియు మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా,
పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటిషన్‌లో డి.హెచ్.ఆర్. మీ స్థిరాస్థిని వేలం కోరి మీ మీద పిటిషన్ దాఖలు చేసి యుండుట వలన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు నోటీసు పంపించినను జారీ కానందు వలన శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమని పై పిటిషన్‌ను తే **02-02-2024** దిన వాయిదా వేయబడి ఉన్నది.
కావున పై తేదీ యందు ఉదయం గం.10.30 నిముషములకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసిందిగా మిమ్ములను ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.
వాయిదా :- 02-02-2024
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్లు
కందుకూరు - 523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

28వ రోజు ఒక్కడే-ఒంటరిగా

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్

ఇ.ఇ. డ్రైన్స్ కార్యాలయంలో ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ, వచ్చే ఎన్నికల్లో తాను తెలుగుదేశం పార్టీ నుంచి పోటీచేస్తున్నానని, సైకిల్ గుర్తిపు ఓటు వేసి, నన్ను ఆశీర్వదించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. ఇ.ఇ. డ్రైన్స్ కార్యాలయంలో ఉద్యోగస్తుల నుంచి మంచి స్పందన లభించింది.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 17వ డివిజన్, వెలగచెట్టు సంగం, శ్రామిక నగర్, అపోలో సెంటర్‌లలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరిం చాలని, చంద్రబాబు నాయుడు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి అభ్యర్థించారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి 17వ డివిజన్, వెలగచెట్టు సంగం, శ్రామిక నగర్, అపోలో సెంటర్‌లలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

మెప్మా ప్రగతి యూనిట్స్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెలూరు కార్పొరేషన్ పరిధిలోని ఎన్‌జిఒ కాలనీలో నెల్లూరు పట్టణ సమాఖ్య 3 పట్టణ ప్రగతి యూనిట్స్‌ను మెప్మా పాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర ప్రారంభించారు మిషన్ బటన్ నొక్కి, జాకెట్ నుడి డిజైన్ ను ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా గ్రాంట్ రూపంలో పొందిన యూనిట్ ను విజయవంతంగా నడిపి, ఇంకొక యూనిట్‌ను ప్రారంభించే విధంగా విజయవం తంగా నడపాలని తెలిపారు.టిఎల్ఎఫ్ అధ్యక్షులు సాధన మాట్లాడుతూ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రోత్సాహంతో యూనిట్ ను విజయంతంగా నడిపి అందరికీ ఆదర్శంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, సుధాకర్, జరినా, శైలమ్మ, హైమావతి, సింధు జిల్లా సమాఖ్య అధ్యక్షులు జ్యోతి, టి ఎల్ ఎఫ్ అధ్యక్షులు భార్గవి రెడ్డి, హరిత పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రచారం చేస్తున్న మాజీమంత్రి నారాయణ

వైసీపీనియంతత్వపాలనతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నియోజక వర్గ పరిధిలోని 51వ డివిజన్‌లో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి బుధవారం ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ జనరల్‌గా నేత ప్రజల వద్దకు వెళ్లి నమస్కారం పెట్టి ఓటును అభ్యర్థిస్తారని, కానీ నెల్లూరు నగర నియోజకవర్గపరిధిలో అలా లేదని, బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తాము ప్రజల వద్దకు వెళుతుంటే వారే తమ వద్దకు వచ్చి భరోసా ఇస్తున్నారన్నారు. ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీయే వస్తుందని, మిమ్మల్ని గెలిపించుకుం టామని మాకే ధైర్యం చెబుతు న్నార న్నారు. నగర నియోజకవర్గపరిధిలో వైసీపీ నేతల అరాచకాలు, వారి ఒత్తిడితో అధికారుల తీరు ఘోరంగా ఉందని తెలిపారు. వ్యాపారాలు, దుకాణాలు నిర్వహి ంచు కోవాలంటేనే వారి వల్ల ఇబ్బం దులు పడుతున్నారని మండ పడ్డారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దౌర్భాగ్య మన్నారు. స్వేఛ్చాయుత వాతావరణంలో పరిపాలన సాగాలే గానీ అరాచకపాలన కొనసాగించాలనుకుంటే ప్రజలు సరైన సమయంలో తగిన విధంగా బుద్ధి చెబుతారని చురకలం టించారు. వైసీపీ నియంతత్వపాలనతో ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. ఈ సమయంలో గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటూ... చంద్రబాబు పరిపా లనే మేలని అనుకుంటున్నారని చెప్పారు. అనంతరం రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బాబుష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నగరంలో పర్యటిస్తున్నప్పుడు అనూహ్యమైన స్పందన ప్రజల నుంచి వస్తుందన్నారు. టీడీపీ హయాంలో నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో అనునిత్యం ప్రజల కోసం కష్టపడ్డా రన్నారు.కార్యక్రమంలో ధర్మవరపు సుబ్బారావు, విజేత రెడ్డి, ప్రశాంత్, వాసు, ప్రశాంత్, ఖయ్యుమ్, పాల్గొన్నారు.

'ముంగమూరు' సేవలు మరువరానివి

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

రాజకీయాల్లో వివాదరహితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్ కష్ణారెడ్డి మన మధ్య లేకపోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అందరి హదయాలను గెలిచిన నేతగా నిలిచారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పేర్కొ న్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మంగమూరు చైతన్య, కువ్వారపు బాలాజీ కలిసి మంగమూరు రెండో వర్ధంతి కార్యక్రమానికి బుధవారం హాజరయ్యారు. నగరంలోని స్టోన్ హౌస్ పేటలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద టిడిపి నేతలు వేణు, సుబ్బు వారి స్నేహితులు కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయంమన్నారం.. రాజకీయాలలో మంగమూరు శ్రీధర్ కష్ణారెడ్డి ప్రత్యేక శైలి అని.. వివాదాల జోలికి పోకుండా.. నగరాన్ని అభివద్ధి చేయడమే లక్ష్యంగా ఆయన పనిచేశారని గుర్తు చేశారు. పొంగూరు నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన సహకారంతో నెల్లూరు సిటీలో పలు అభివద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఆయన రెండో వర్ధంతిని పురస్కరించుకొని సుమారు 500 మందికి అన్నదానం చేయడం గొప్ప విషయమని కితాబిచ్చారు.. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగమూరు చైతన్య, బ్రహ్మం గుప్తా, కొండా ప్రవీణ్, బచ్చుల ప్రసాద్, బ్రహ్మనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు



చెక్కును అందజేస్తున్న దృశ్యం

ఆసరా పేదింటి వెలుగు నింపే పొదుపు మహిళలకు బాసటగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి మన జగన్ మోహన్ రెడ్డి అని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని నార్తురాజుపాలెంలో బుధవారం జరిగింది. ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరెయ్యారు. అనంతరం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటిపాపలా కాపాడే శక్తి మహిళలకే ఉందన్నారు. అందుకే మన ముఖ్య మంత్రి మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తారని తెలిపారు గడిచిన నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలలో మహిళల ద్వారా రూ.2. లక్షల 66 వేల 772 కోట్లు అందించారని తెలిపారు. చంద్రబాబు పొదుపు రుణాలు మాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన వారిని మోసం చేశారని చెప్పారు. అందువల్లే మహిళల ఆశీర్వాదం జగనన్నకే ఉందన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్‌తో కలిసి వస్తుంటే మరోపక్క బీజేపీ, కాంగ్రెస్ వస్తున్నా యన్నారు. వీరంతా ఎన్నికలు రెండు నెలల ముందే కన్పిస్తున్నారని. గడిపిన నాలుగున్నరేళ్లలో ఎక్కడ ఉన్నారో ప్రజలే ఆలోచించాలన్నారు. చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదని చెప్పారు. ఎప్పుడూ ఎన్నికలలో పోటీ చేసిన ఏదొక పార్టీతో పొత్తులేనిదే చేయరన్నారు. పేదలు, పెత్తందారులకు మధ్య జరిగే ఎన్నికలని చెప్పారు. పేదలు జగనన్న పక్షాన ఉంటే పెత్తందారులు చంద్రబాబు పక్షాన ఉన్నారని తెలిపారు.

షర్మిలమ్మ ఇది తగునా..!

షర్మిలమ్మ కాంగ్రెస్‌తో చేతులు కలిపి స్వయాన అన్నపై విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. స్వయాన తండ్రి కీర్తిశేషులు వైఎస్ పేరును చాట్ చేతుల్లో పెట్టి స్వయాన అన్నను ఆరు నెలలు అక్రమ కేసులతో జైల్లో పెట్టిన కాంగ్రెస్ పార్టీతో చేతులు కలపడం షర్మిలమ్మకు తగునా అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ రాష్ట్రంలో ఒక్క సీటు కూడా రాలేదని మరలా సిఎం జగనేనని స్పష్టం చేశారు. తొలుత సిఎం చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. కార్యక్రమంలో వీరి చలపతిరావు. డి.నిరంజన్ బాబు రెడ్డి, జి విజయ్ కుమార్, ఎంపీడీఓ పి సుబ్రహ్మణ్యం, ఎంపీపీ జి.జ్యోతి, జెడ్‌పిటిసి పి. సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నారాయణ విద్యా సంస్థలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అభియోగాలు చేయడం సరికాదని... తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని నారాయణ స్కూల్‌లో విలేకరుల సమా వేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తమ విద్యా సంస్థలకు సంబంధించిన విద్యార్థుల డేటాను సేకరిం చి...ఓటర్లను వ్యక్తిగత డేటాను మేము సేకరిస్తున్నా మన్నారు. వారిని ఓటర్లగా మలుచు కొని...ప్రలోభ పెట్టే ప్రయ త్నాలు చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఇలాంటి దుర్మార్గపు చర్యలకు వైసీపీ నాయకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. నారాయణ విద్యా సంస్థలు ఎప్పుడూ ఇలాంటి తప్పుడు పనులు చేయదని స్పష్టం చేశారు. తామెప్పుడు ఎన్నికల విధానాన్ని అనుసరించి కానీ...మరే ఇతర అంశాలను తాము విద్యార్థుల డేటా నుంచి సేకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు ఇలాంటి అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు.



షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఆదాల

వ్యాపారం అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నగరంలోని చిన్న బజార్‌లో ఫయాజ్ ఆధ్వర్యంలో ఇమ్రాన్ జ్యూవెలర్స్‌ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి వ్యాపారంలో ఉన్న ఫయాజ్ తన మూడవ బ్రాంచ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కస్టమర్లకు నాణ్యమైన, ఆధునిక మోడల్స్ అందించడంలో ఎంతో పేరు కలిగిన ఫయాజ్ వ్యాపారం అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, ఫయాజ్ జ్యూవెలర్స్ అధినేత ఫయాజ్, జెడ్‌పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, పాశం తిరుపతి, ఇమ్రాన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో రచయిత పంచాగ్నుల విశ్వేశ్వర శర్మ జ్ఞాపకార్థం ప్రముఖులకు అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా విశ్వేశ్వర శర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జి.ఎస్.టి.అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ సి.హెచ్.ఉషా కిరణ్ మాట్లాడుతూ సేవా తత్పరులు రచయిత విశ్వేశ్వర శర్మ మన మధ్య లేకపోయినా ఆయన గుర్తుగా ప్రముఖులకు అవార్డులు అందజేస్తున్న మురళీమోహన్ రాజును అభినందించారు. అనంతరం రచయిత రాచపాలెం రఘు, కవి జంజం కోదండరామయ్యకు సాహితీ రత్న అందజేశారు. డాక్టర్ చీదరాల చెన్నయ్య, దూబిశెట్టి కళ్యాణిలకు సేవారత్న అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు సభాధ్యక్షులుగా వ్యవహారించారు. కార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, బొనిగి ఆనందయ్య, ఎస్.వి.రమేష్ బాబు, అందే శ్రీనివాసులు, ఎన్.బలరామయ్య నాయుడు, టి.వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, కోడూరు శైలజ, గంటా రవికుమార్, దశరధరామిరెడ్డి పాల్గొన్నారు.